వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 156 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-




## కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

- జనవరిలో పదవుల పందెం
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి
- కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ సూచన

-సంగారెడ్డి,
కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగతం కాదన్నారు.

-మిగతా 3 లో



# ఏడాదిలోపే 50 వేల ఉద్యోగాలిచ్చాం



- 50 రోజుల్లో రుణ మాఫీ చేశాం
- రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసం
- ప్రధానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదు
- పదకొండేళ్లలో మహారాష్ట్రకు ఒక్క విజయగాథ లేదు
- ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని అన్నారు
- 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు అన్నారు
- రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ ఎక్కడ?
- రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారు
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి




పుణే,
తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను

-మిగతా 3 లో



## నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- ఇదో మైలురాయి కానుందన్న మంత్రులు

వరంగల్,
వరంగల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన విజయోత్సవ సభకు భారీఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు సంబంధించి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్ బాబులు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. ఈ సభ కాంగ్రెస్ పాలనలో ఓ మైలురాయి అన్నారు.

-మిగతా 3 లో



## సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

- బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్షపై 2 వారాల్లో చెప్పండి
- రాష్ట్రపతిని కోరిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,
బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి ముందు సమర్పించాలని రాష్ట్రపతి కార్యదర్శి సుప్రీంకోర్టు ఆదేశించింది. రెండు వారాల్లో క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించాలని రాష్ట్రపతిని సుప్రీంకోర్టు కోరింది. అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో రాజోనాకు మరణశిక్ష విధించబడింది. దీంతో నిందితుడు రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటిషన్‌ను దాఖలు చేశాడు. క్షమాభిక్ష పిటిషన్‌ను పరిష్కరించడంలో జాప్యం కారణంగా.. శిక్షను తగ్గించి, విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాజోనా సుప్రీంకోర్టులో దరఖాస్తు చేశారు. నిర్ణీత గడువులోగా క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించకపోతే

-మిగతా 3 లో

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ



- సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?
- లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు
- గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు
- తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలి
- భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది
- లగచర్ల ఘటన చిన్నదేమీ కాదు..
- ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

-న్యూఢిల్లీ,
మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు.

-మిగతా 3 లో



## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ముగిసిన ప్రచార హోరు

- జోరుగా ప్రచారం నిర్వహించిన కూటమి నేతలు
- దుమారం రేపిన పత్రికా ప్రకటనలు

న్యూఢిల్లీ,
మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ప్రచార హోరు ముగిసింది. గత కొద్దిరోజులుగా నాయకులు ప్రచారాన్ని హోరెత్తించారు. రాత్రి, పగలు తేడా లేకుండా అభ్యర్థులంతా

-మిగతా 3 లో

## మూసీ పునరుజ్జీవం వద్దని కేసీఆర్ చెప్పగలరా



-హైదరాబాద్,
మూసీ పునరుజ్జీవంపై భారాస రాద్ధాంతం సృష్టిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవం వద్దని మాజీ సీఎం కేసీఆర్ బయటకు వచ్చి చెప్పగలరా అని సవాల్ చేశారు. అలా చెప్తే పనులు ఆపేస్తామని మంత్రి సవాల్ చేశారు. మూసీ మురికి కూపంగా ఉండాలనే వారు కోరుకుంటున్నారని మండిపడ్డారు. సబర్మతి పునరుద్ధరణ కోరుకున్న బిజెపి ఇక్కడ మాత్రం

-మిగతా 3 లో

- అలా చెబితే...వెంటనే పనులు ఆపేస్తాం
- లగచర్ల ఘటనలో అధికారలుపై దాడి దారుణకాండ
- కెటిఆర్ అనుచరులే పక్కా ప్లాన్ చేశారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు




హైదరాబాద్,
టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు పేపర్లకు కలిపి మొత్తంగా 50 శాతం మందే హాజరయ్యారు. పేపర్1 పరీక్షకు 51.1 శాతం, పేపర్ 2 పరీక్షకు 50.7శాతం హాజరు కాగా, సోమవారం నిర్వహించిన పేపర్ 3కి 50.24 శాతం మంది

-మిగతా 3 లో

# ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం..

-కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలేవి?
-కఠిన చర్యలు అమలు చేయడంలో ఎందుకు ఆలస్యం
-ఆప్ సర్కార్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ,**
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతూ.. గాలి నాణ్యత అధ్వానంగా మారడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. ఢిల్లీ- ఎన్సీఆర్ పరిధిలో కాలుష్యాన్ని నివారించేందుకు కఠిన చర్యలు అమలు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువ పెరిగిపోతుంటే ఏం చేస్తున్నారని క్వశ్చన్ చేసింది. దేశ రాజధానిలో వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ కామెంట్స్ చేసింది.దీంతో కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కీలక సమావేశం ఏర్పాటు చేసింది. కాసేపట్లో అధికారులతో మంత్రి గోపాల్ రాయ్ భేటీ కానున్నారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ అమలుపై ఈ మీటింగ్ లో ప్రధానంగా చర్చించనున్నారు. మరోవైపు, కాలుష్య నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై పిటిషన్ కొనసాగింది. ఈ రోజు (సోమవారం) ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ లో 481 పాయింట్లు నమోదు అయింది.


# హైదరాబాద్ లో మరోసారి ఐటీ దాడులు..

స్వస్తిక్ రియల్ ఎస్టేట్ కంపెనీలో తనిఖీలు




**హైదరాబాద్,**
హైదరాబాద్ బేగంబజార్‌లో ఐటీ దాడులు కలకలం సృష్టించాయి. స్వస్తిక్ రియల్ ఎస్టేట్ కంపెనీలో తనిఖీలు నిర్వహించారు ఐటీ అధికారులు. బేగంబజార్, బంజారాహిల్స్, షాద్‌నగర్, చేవెళ్లలో భారీ బందోబస్తు మధ్య ఉదయం నుంచి ఐటీ తనిఖీలు కొనసాగిస్తున్నారు. కల్పన రాజేంద్ర, లక్ష్మణ్ నివాసాల్లో సోదాలు జరిపిన అధికారులు MNC కంపెనీకి 300 కోట్ల రూపాయల విలువైన ల్యాండ్ విక్రయించినట్టు గుర్తించారు. అలాగే షాద్‌నగర్‌లోని భూమి అమ్మినట్టు వివరాలు సేకరించారు. బ్యాలెన్స్ షీట్స్‌లో భూవిక్రయం చూపలేదన్న ఆరోపణల నేపథ్యంలో ఐటీ రైడ్స్ కొనసాగుతున్నాయి.

# వేములవాడ అభివృద్ధి పనులకు రూ.127.65 కోట్లు



**హైదరాబాద్,**
వేములవాడలో అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.127.65 కోట్లు మంజూరు చేసింది. శ్రీరాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తుల సదుపాయాలకు రూ.76 కోట్లు కేటాయించింది. వేములవాడ ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణ చేపట్టనున్నారు. ఇందుకు అవసరమైన భూసేకరణకు ప్రభుత్వం రూ.47.85 కోట్లు మంజూరు చేసింది. బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల వరకు డ్రైనేజీ నిర్మాణానికి రూ.3.8 కోట్లు కేటాయించింది.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**తిరుమల,**
కార్తిక మాసం సందర్భంగా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఏడుకొండల వాడిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో మూడు కంపార్టుమెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 71,441 మంది భక్తులు దర్శించుకోగా 23,595 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు స్వామివారికి సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.87 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# జీ 20 సదస్సు షురూ

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, వాతావరణ మార్పులపై చర్చ
-రియోలో కళారూపాలతో మోడీకి స్వాగతం



**రియో డీ జెనీరో**
వాతావరణ సంక్షోభం, పశ్చిమాసియాలో, యూరప్‌లో యుద్ధాలు, ఉద్రిక్తతలతో యావత్ ప్రపంచం సతమతమవుతున్న వేళ సోమ, మంగళవారాల్లో జీ 20 దేశాల నేతలు సమావేశమయ్యారు. ఆకలి, దారిద్ర్యం, అసమానతలపై పోరాటమే ప్రధాన ధ్యేయంగా ఈ సదస్సు సాగుతోంది. ఆర్థిక, సామాజిక, పర్యావరణపరమైన సుస్థిర అభివృద్ధి, అంతర్జాతీయ సపరిపాలనకు సంస్కరణలు వంటి అంశాలు ప్రధానంగా చర్చిస్తున్నారు. ఆఫ్రికన్ యూనియన్‌ను కొత్తగా గ్రూపులోకి తీసుకున్న తర్వాత జరుగుతున్న మొదటి సదస్సు ఇది. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికే ఈ సదస్సు కోసం రియో డీ జెనీరో చేరుకున్నారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆయన నైజీరియాలో పర్యటించి సోమవారం రియో చేరుకున్నారు. ఈ మేరకు విదేశాంగ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. విమానాశ్రయంలో మోడీకి స్వాగతం పలికిన చిత్రాలు కూడా పంచుకుంది. పలువురు ప్రపంచ నేతలతో అర్థవంతమైన చర్చలు జరిపేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానంటూ ప్రధాని మోడీ కూడా ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ సదస్సు ముగిసిన అనంతరం ఆయన గయానా అధ్యక్షుడు మహ్మద్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానం మేరకు ఆ దేశం వెళతారు. గత 50ఏళ్ల పై కాలంలో భారత ప్రధాని గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి. భారతీయ వారసత్వంపై బ్రెజిల్ నిర్మించబడిందని ఈ పర్యటనకు ముందు మోడీ వ్యాఖ్యానించారు. "ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్" అన్న మన దార్శనికతను కొనసాగించేలా చర్చలు జరగాలని కోరుకుంటున్నానని చెప్పారు. అనేక దేశాల నేతలతో ద్వైపాక్షిక చర్చలు జరిపేందుకు, పరస్పరం అభిప్రాయాలు పంచుకునేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటానని చెప్పారు.

**రియోలో ఘన స్వాగతం**
మోడీ రియో చేరుకోగానే అక్కడి భారతీయులు ప్రధానికి సంస్కృత మంత్రాలతో స్వాగతం పలికారు. ఆయనను స్వాగతిస్తూ సాంస్కృతిక కళా రూపాలను కూడా ప్రదర్శించారు. రియోలో గుర్తుంచుకోదగిన రీతిలో తనకు స్వాగతం లభించిందని, బ్రెజిల్‌లో భారతీయ సంస్కృతి వెల్లివిరిసిందని మోడీ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వారి స్వాగత సత్కా రాలు తన మనసును తాకాయని, ఖండాంతారాల మీదుగా మనల్ని కట్టిపడేస్తున్న వారి ప్రేమాభిమానాలు ఆ స్వాగతంలో ప్రతిబింబించాయని పేర్కొన్నారు.

# ప్రజల దృష్టిని మళ్లించడమే వారి పని

-మహారాష్ట్రలో బీజేపీ పాచిక పారదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్




**ముంబయి**
మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి గడువు దగ్గరపడడంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీపై విమర్శలకు మరింత పదును పెట్టారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి కాషాయ పార్టీ విభజన భాషను వాడుతోందని ఆయన ఆరోపించారు. రాహుల్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 'ఎన్నికలలో ప్రధానాంశం నిరుద్యోగం. మహారాష్ట్రలో నిరుద్యోగం పెరిగిపోతోంది. ఏడు లక్షల కోట్ల రూపాయల విలువైన ఎనిమిది ప్రాజెక్టులు రాష్ట్రం నుండి తరలిపోతున్నాయి. ఫలితంగా ఐదు లక్షల ఉద్యోగాలకు మంగళం పాడుతున్నారు. ధారవిలో లక్ష కోట్ల రూపాయల విలువైన ముంబయి ప్రజల భూమిని ఒక వ్యక్తికి కట్టబెడుతున్నారు. వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు బీజేపీ చేసిందేమీ లేదు. ధర్మయుద్ధం వంటి మాటలు చెబుతూ సమస్యల నుండి ప్రజలను దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. వారికి మరో ప్రత్యామ్నాయం లేకే ఇలా చేస్తున్నారు' అని మండిపడ్డారు. అయితే బీజేపీ చేస్తున్న ఈ ప్రయత్నాలు మహారాష్ట్ర ఓటర్లపై ఎలాంటి ప్రభావం చూపబోవని రాహుల్ చెప్పారు. మోడీ, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ, ధారవి పునరభివృద్ధి మ్యాప్ ఫొటోలతో ఉన్న ఖజానా పెట్టెను రాహుల్ ప్రదర్శిస్తూ 'ఈ సురక్షితమైన పెట్టె గురించే ఆయన ఆందోళన చెందుతున్నారు. భారత ప్రధాని మద్దతు లేకుండా అదానీ ప్రజల నుండి ధారవి భూమిని తీసుకోలేరు. ఇదే అసలైన ఎన్నికల ప్రచారాంశం' అని అన్నారు. ఆ వ్యాపారవేత్త ఓడరేవులు, విమానాశ్రయాలు, గనులు, ధారవి పునరభివృద్ధి%౯%ఇలా అన్ని ప్రాజెక్టులను సొంతం చేసుకుంటున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర సంపదను రాష్ట్ర ప్రజలకు ఇవ్వాలా లేక ఒకే వ్యక్తికి కట్టబెట్టాలా అనేదే ఈ ఎన్నికలలో ప్రధాన ప్రశ్నగా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గుజరాత్‌కు తరలిపోతున్న ఎనిమిది ప్రాజెక్టుల పేర్లను చదివి వినిపించారు. ఎన్నికలలో మహా వికాస్ అఘాడీని గెలిపిస్తే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పరిరక్షిస్తుందని రాహుల్ హామీ ఇచ్చారు. ధారవిలో జరుగుతున్నది ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని, ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి ధారవిపై ఓ ఒప్పందానికి వచ్చామని ఆయన చెప్పారు.

# అంబులెన్స్‌కు దారినివ్వని వ్యక్తికి రూ.2.5లక్షల జరిమానా

**న్యూఢిల్లీ,**
రోడ్డుపై సైరన్ మోగిస్తూ అంబులెన్స్ వెళ్తుందంటే ఎవరో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని అర్థం. అందుకే అంబులెన్స్ సౌండ్ వినిపించగానే ఎంతటివారైనా సరే వెంటనే తమ వాహనాలను సైడ్‌కు తీసుకుంటారు. సినీ సెలబ్రిటీలైనా, రాజకీయ నేతలైనా.. చివరికి ప్రధాని, రాష్ట్రపతి అయినా సరే అంబులెన్స్ వెళ్లేందుకు దారి ఇస్తారు. అయితే, కొందరు ఆకతాయిలు ఇవేవీ పట్టించుకోరు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోగా.. అడ్డుగా వెళ్తుంటారు. తాజాగా ఓ వ్యక్తి అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు పోలీసులు షాక్ ఇచ్చారు. కారు నడిపిన వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా.. భారీ జరిమానా కూడా విధించారు. ఈ ఘటన కేరళలో నవంబర్ 7న చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తిని చలకుడిలోని పొన్నాని నుంచి త్రిస్సూర్ మెడికల్ కాలేజీకి అంబులెన్స్‌లో తీసుకెళ్తున్నారు. రోడ్డుపై అంబులెన్స్ వెళ్తుంటే అన్ని వాహనాలూ సైడ్‌కు వెళ్లాయి. అయితే, ఓ కారు మాత్రం అంబులెన్స్ ఎంతగా హారన్ కొడుతున్నా, కుయ్ కుయ్ అంటూ సౌండ్ చేస్తున్నా అవేవీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. దాదాపు రెండు కిలోమీటర్ల వరకూ అంబులెన్స్ ఆ కారు వెనకాలే వెళ్లాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో కేరళ పోలీసుల దృష్టికి వెళ్లడంతో వారు చర్యలకు ఉపక్రమించారు. వీడియో ఆధారంగా ఆ కారు ఎవరిదో గుర్తించారు. నేరుగా ఆ వ్యక్తి ఇంటికి వెళ్లి.. అంబులెన్స్‌కు దారి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దీంతో అతడు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పోలీసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సదరు వ్యక్తికి షాక్ ఇచ్చారు. దాదాపు రూ.2.5 లక్షల భారీ జరిమానా విధించారు. అంతేకాదు అతడి లైసెన్స్ కూడా రద్దు చేశారు.

# 21న హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

**హైదరాబాద్ :** ఈ నెల 21న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి దీపోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొననున్నారు. అందులో భాగంగా హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అక్కడ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్, ఆర్ అండ్ బీ, అగ్ని మాపక శాఖ, విద్యుత్ శాఖ, వైద్యారోగ్య శాఖ, జీహెచ్ఎంసీతో నిర్వహించిన కో ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో రాష్ట్రపతి భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతా ఏర్పట్లలో పాల్గొనే అధికారుల జాబితాను తమకు అందించాలని కోరారు. అగ్ని మాపక శాఖ పాత్ర కీలకమని అధికారులు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. నిరంతరం ఫైర్ సిబ్బంది పర్యవేక్షణ చేయాలని కోరారు. జీహెచ్ఎంసీ ద్వారా పారిశుద్ధ్య పనులు నిరంతరం జరగాలని సూచించారు. స్ట్రీట్ లైటింగ్, లూస్ వైర్లు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఐదు మెడికల్ స్టాల్స్‌తో పాటు అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ముఖ్యంగా స్టేజ్ ఏర్పాటుపై ఆర్ అండ్ బీ శాఖ ధృవీకరణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వెంటకాచారి, ఆర్డీఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం

(మొదటి తరువాయి)

నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు%ో% ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు%ో% అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ. 18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం%ో% ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ. 400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ. 400 గ్యాస్ సిలిండర్‌ను రూ. 1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ. 500కే సిలిండర్ ఇస్తున్నాం%ో% 50 లక్షల కుటుంబాలు రూ. 500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ. 10 లక్షలకు పెంచాం%ో%పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మా గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలు.. మోదీ గ్యారంటీలు కాదు.. భారతీయ జుటా పార్టీ గ్యారంటీలు కాదన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియా హామీ ఇచ్చారు.. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ దెబ్బతింటదని తెలిసినా ఇచ్చారన్నారు. ఈ రోజుతో ఎన్నికల ప్రచారం ముగుస్తున్నందున మోడీ.. బీజేపీ నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా%ో%అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతా అన్నారు. మోడీకి%ో% పదకొండేళ్ల కాలంలో దేశంలోనూ, మహారాష్ట్రలోనూ విజయగాథలు (సక్సెస్ స్టోరీలు) ఏం లేవన్నారు. ముంబయి దేశానికి ఆర్థిక రాజధాని%ో% మహారాష్ట్రలో రాజకీయంగా దేశంలో రెండో పెద్ద రాష్ట్రం..అటువంటి రాష్ట్రాన్ని మోదీ కోవర్ట్ ఆపరేషన్లు.. విద్రోహుల అడ్డాగా మార్చారన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని తెలిపారు. శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌ను మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోడీకి గులాంగా మారారని మండిపడ్డారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులాంగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని తెలిపారు.

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

(మొదటి తరువాయి)

లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు. లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడుతున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్‌లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం మా హయాంలో 14వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నారని.. తమ హయాంలో ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. మా బీఆర్ఎస్ నేతలందరూ జాతీయ మానవహక్కుల, మహిళా హక్కుల కమిషన్‌ను కలిశారన్నారు. ఎస్టీ హక్కుల కమిషన్ సైతం కలిసి లగచర్ల దమనకాండ వివరించారన్నారు. సీఎం నియోజకవర్గంలో తొమ్మిది నెలలుగా గొడవలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎకరానికి రూ. 60-రూ. 70లక్షల విలువైన భూమికి రూ. 10లక్షలు ఇస్తామంటున్నారని.. లగచర్ల అర్ధరాత్రి మహిళలనీ చూడకుండా దాడులు చేశారన్నారన్నారు. గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని.. మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ కొడంగల్ దమనకాండపై ఎందుకు మాట్లాడరు ? మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ సైతం స్పందించాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో ఈ విషయం లేవనెత్తుతాం.. పార్లమెంట్‌లోనూ ఈ విషయం మాట్లాడాలని కోరుతామన్నారు.

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ముగిసిన ప్రచార హోరు

(మొదటి తరువాయి)

ఓటర్లను దర్శనం చేసుకున్నారు. ఇక ప్రధాని మోడీ దగ్గర నుంచి కేంద్రమంత్రులు వరకు ప్రచారం నిర్వహించారు. అలాగే రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, ఇండియా కూటమిలోని ముఖ్యనాయకులంతా ప్రచారం చేపట్టారు. ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి నేతలంతా పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. మాటల తూటాలు పేల్చుకున్నారు. సోమవారంతో ప్రచారం ముగిసింది. ఇక పోలింగ్ మిగిలి ఉంది. ఇక చివరి రోజు పేపర్లలో వచ్చిన ప్రకటనలు కాకరేపాయి. కర్ణాటక ప్రభుత్వ పథకాలపై ఎన్డీఏ కూటమి ప్రకటనలు ఇచ్చింది. ఈ ప్రకటనలు చివరి రోజు తీవ్ర దుమారమే రేపాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న గ్యారంటీ పథకాలను మహారాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు జారీ చేసిందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఓట్ల కోసం ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వంజమెత్తారు. మహాయుతి ప్రభుత్వంపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నామని చెప్పారు. నవంబర్ 20న మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే జార్ఖండ్‌లో నవంబర్ 13న తొలి విడత పోలింగ్ ముగిసింది. చివరి విడత బుధవారం జరగనుంది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ఫస్ట్ ఫేజ్‌లో 43 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరిగింది. మిగతా స్థానాలకు బుధవారం జరగనుంది. ఇక మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి. రెండు రాష్ట్రాల్లో ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి పోటాపోటీగా తలపడ్డాయి. ఈసారి ప్రజలు ఎవరికి పట్టంకడతారో చూడాలి. మహారాష్ట్రలో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం.. చివరి రోజు మరింత వేడెక్కింది. ప్రత్యర్థుల వైఫల్యాలు ఇవేనంటూ అధికార, విపక్షాలు వార్తాపత్రికల్లో ఇచ్చిన ప్రకటనల రూపంలో వార్ కొనసాగింది. ఇదే సమయంలో కర్ణాటక పథకాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలను సిద్ధరామయ్య ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది.

## మూసీ పునరుజ్జీవం వద్దని కేసీఆర్ చెప్పగలరా

(మొదటి తరువాయి)

డ్రామాలు ఆడతున్నదన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఘర్షణకు దిగింది కేటీఆర్ అనుచరులేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. అధికారులపైనే దాడికి తెగబడ్డ గుండాలు బిఆర్ఎస్‌లో ఉన్నారని అన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండబోదన్నారు. గతంలో తాము కూడా ఎన్నో నిరసనలు, ఉద్యమాలు చేశామని, ఏనాడూ పోలీసులు, కలెక్టర్లపై దాడికి పాల్పడలేదన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేస్తే తప్పు లేదన్నారు. అయితే, లగచర్లలో భూములు లేని స్థానికేతరులను తీసుకొచ్చి గొడవ చేయించారని మండిపడ్డారు. నిందితుడు సురేశ్ మాజీ ఎమ్మెల్యేతో 90 సార్లు మాట్లాడారని అన్నారు. రేప్ కేసులో నిందితుడిగా ఉన్న సురేశ్ తన అనుచరుడేనని కేటీఆర్ కూడా గతంలో అంగీకరించినట్లు చెప్పారు. ఆర్ఆర్ఆర్‌కు ఇప్పటికే 90శాతం భూసేకరణ పూర్తి చేశాం. దీనికి సంబంధించి జనవరిలో టెండర్లు పిలుస్తాం. రైతులకు భూ పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభిస్తాం. రూ. వేల కోట్లు వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ. 7 వేల కోట్లకే అప్పగించారు. గత ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టును 2016 నుంచి పెండింగ్‌లో పెట్టింది. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు ఇచ్చే నిధులపై కేంద్రం స్పష్టత కోరితే ఇవ్వలేదు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఈ ప్రాజెక్టుపై అడుగు ముందుకు పడలేదు. ఓఆర్ఆర్ వల్లే ఆర్ఆర్ఆర్ కూడా హైదరాబాద్, తెలంగాణకు గేమ్‌ఛేంజర్ అవుతుంది. శ్రీశైలం క్షేత్రానికి రూ. 7 వేల కోట్లతో ప్రాజెక్టు సాధించనున్నాం. శ్రీశైలానికి రిజర్వ్ ఫారెస్ట్ గుండా 62 కి.మీ మేర సింగిల్ పిల్లర్ ఫ్లై ఓవర్ ప్రాజెక్టు సాకారం అవుతుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మూసీ ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యారు, యాదాద్రి జిల్లాలో పర్యటించాలి.

## కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారని.. తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలని సూచించారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నా యన్నారు. కార్యకర్త కూడా సీఎంను కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు నారాజ్ అయితే తాము కుర్చీ దిగాల్సిందేనన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి.. ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని కామెంట్స్ చేశారు. కేసీఆర్ రాష్టాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు. బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని సెటైర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని.. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని అన్నారు.

## నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

(మొదటి తరువాయి)

మహిళాశక్తి సదస్సుతో సత్తాచాటుతామని అన్నారు. మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని మంత్రులు అన్నారు. ఇకపోతే ఓరుగల్లుకు మహర్దశ వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనకు ముందే నిధుల వరద పారింది. మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ, భూసేకరణ, విజన్-2041 వరంగల్ నూతన మాస్టర్ ఎ÷-లాన్‌ను ఆమోదిస్తూ ఆదివారం సాయంత్రం జీవో జారీ చేశారు. గత మూడేళ్లుగా నిధులు లేక పెండింగ్‌లో ఉన్న వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిపాలన భవన నిర్మాణానికి రూ. 32.50 కోట్లు కేటాయించారు. ఐదు అంతస్తులు, ఆధునిక హంగులతో భవన నిర్మాణం చేపడతారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనపై గ్రేటర్ వరంగల్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అప్రమత్తమైంది. హనుమకొండ బాలసముద్రంలో కాళోజీ కళాక్షేత్రం, హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేటు, ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల సభాస్థలి, కాజీపేట నుంచి హనుమకొండ వరకు ప్రధాన రహదారులకు మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు ఫాగింగ్ తదితర పనుల పురోగతిని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. సీఎం పర్యటన ముగిసే వరకు అన్ని విభాగాల వింగ్ అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులు నగరంలోనే ఉండాలని, సెలవులు లేవని కమిషనర్ ఆదేశించారు. వరంగల్ త్రినగరాల చుట్టూ ప్రతిపాదించిన ఇన్నర్ రింగురోడ్డు పొడిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఖమ్మం జాతీయ రహదారి నాయుడు పంపు కూడలి నుంచి ఖిలావరంగల్ కోట, స్తంభంపెల్లి శివారు మీదుగా నర్సంపేటరోడ్ జానిపీరీల నుంచి గొర్రెకుంట క్రాస్‌రోడ్, కీర్తినగర్ నుంచి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ వరకు 8 కి.మీ. ఇన్నర్ రింగురోడ్డును పొడిగించారు. 200 అడుగుల రహదారి పనుల అంచనా వ్యయాన్ని రూ. 50 కోట్ల నుంచి రూ. 80 కోట్లకు పెంచారు. గతంలో సీఎం హామీల పథకం ద్వారా రూ. 50 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ప్రభుత్వం రూ. 30 కోట్లు కేటాయించింది.

## సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

(మొదటి తరువాయి)

ఉపశమనం కోసం పిటిషనర్ అభ్యర్థనను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను డిసెంబరు 3వ తేదీకి వాయిదా వేసింది. పంజాబ్ సచివాలయం.. ఉదయం 12 గంటలు.. కారులో కూర్చున్న ముఖ్యమంత్రి బియాంత్‌సింగ్.. ఎవరితోనే మాట్లాడుతున్నాడు. సరిగ్గా ఇదే సమయంలో అక్కడికి వచ్చిన ఓ మానవ బాంబు తనను తాను పేల్చుకున్నాడు. ఈ సంఘటనలో సీఎం బియాంత్ సింగ్ అక్కడికక్కడే విగతజీవిగా మారగా.. మొత్తం 16 మంది కూడా చనిపోయారు. ఈ హత్యాకాండకు పాల్పడిన ఇద్దరికి ఉరిశిక్ష, మరో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష తీర్పును కోర్టు ప్రకటించింది. ఈ ఘటన సరిగ్గా ఇదే రోజున 1995 లో జరిగింది. భారతదేశానికి స్వాంతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పంజాబ్‌లో అల్లర్లు, ఆందోళనలు సర్వసాధారణంగా మారాయి. ఎప్పుడు ఏదో ఒక చోట హింస జరిగేది. ఆందోళనలకు పుల్‌స్టాప్ పెట్టేందుకు కేంద్రం చాలా సార్లు అక్కడ రాష్ట్రపతి పాలన విధించింది. 1987 లో కూడా కేంద్రం రాష్ట్రపతి పాలనకు ఆదేశించింది. నాలుగేండ్ల తర్వాత అక్కడి అసెంబ్లీకి ఎన్నికలు జరుపగా, కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా బియాంత్ సింగ్ నియమితులయ్యారు. వేర్పాటువాదంతో హింసకు పాల్పడుతున్న ఖలిస్తానీ తీవ్రవాదుల సమస్య బియాంత్ సింగ్ ముందు పెద్ద సవాల్‌గా నిలిచింది. సచివాలయం వద్ద కారులో కూర్చుండి అధికారులతో మాట్లాడుతుండగా బెల్ట్ బాంబు రూపంలో మృత్యువు ఎదురుగా వచ్చింది. భద్రతా అధికారులు పక్కకు తప్పించేంతలో ఒక్కసారిగా విస్ఫోటనం జరిగి.. బియాంత్‌సింగ్‌తో పాటు ఎందరో ముక్కలుముక్కలుగా మారిపోయారు. ఈ దాడికి ప్రధాన కారకులైన జగతార సింగ్, బల్వంత్ సింగ్ రాజోనాలకు పంజాబ్ కోర్టు ఉరిశిక్ష విధించింది. మరో ముగ్గురికి జీవిత ఖైదు విధించింది. అయితే, తర్వాత జగతార సింగ్ హైకోర్టును ఆశ్రయించగా.. జగతారకు కింది కోర్టు విధించిన శిక్షను జీవిత ఖైదుగా పంజాబ్ హైకోర్టు మారుస్తూ తీర్పునిచ్చింది. కానీ, బల్వంత్ సింగ్ శిక్షను హైకోర్టు సమర్థించింది. కాగా, 2019 లో గురుపూరబ్ సందర్భంగా బల్వంత్‌సింగ్ శిక్షను జీవిత ఖైదుగా కేంద్ర హోం శాఖ మార్చింది.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

(మొదటి తరువాయి)

హాజరైనట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 71.30 శాతం మంది హాజరు కాగా, అత్యల్పంగా వరంగల్ జిల్లాలో 49.93 శాతం మంది హాజరయ్యారు. ఈ గ్రూప్-3 నోటిఫికేషన్ ద్వారా 1363 పోస్టులను భర్తీ చేయనున్నారు.

## సంపాదకీయం

# జనాభా పెరుగుదలతో వనరుల కొరత !

జనాభా పెరుగుదల వనరులకు ముప్పుగా పరిణమించనుంది. ఆరత్లాంటి దేశాలు ఇప్పటికే జనాభాతో సమస్యలు ఎదర్కొంటోంది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం చాలా పాతది. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. జనాభా నియంత్రణ అన్నది అన్ని వర్గాలకు,కులాలకు సమానంగా ఉండాలి. దీనిలో నియంత్రణఅన్నది ఉండరాదు. దీనికితోడుయువత జనాభాతగ్గుతోందన్న ఆందోళన కూడా ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రాష్ట్రాలు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావుండరాదు. అలాగే మతాల ఆధారంగా జనాభాపై ఆంక్షలుఉండరాదు. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగగా మారింది. నిరుద్యోగం పెరిగుతోంది. వనరులు రోజురోజుకూ హరించుకుపోతున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమించింది. దాదాపు 140 కోట్లు అంటున్నా ...145 కోట్లు ఉండవచ్చని అంచనా.రానున్న జనాభా లెక్కల సేకరణలో ఇది మరింత స్పష్టత రానుంది. జనాభా పెరుగుదలపై ఐక్యరాజ్యసమితి లెక్కలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోంది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గరు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్దుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారందరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్ల లో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే పేర్కొంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జన విస్ఫోటనం విపరీతంగా ఉంది. దీనిని అభివృద్ధిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభాను పెంచుకుంటూ పోతే వారికి తినడా నికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది. ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టం వాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌభాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల దేశంలో ఏకీకృత జనాభా విధానం రావాలి. జనాభా నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టుకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠిన చర్యలకు ఉపక్రమించాలి.

# 'కల్తీ' సర్వాంతర్యామి



బతకటానికి తిండి తింటాం మనం. కానీ, తింటే బతకలేమని తెలుస్తోంది నేడు. ఇందుగలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు ఆహార పదార్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. బ్రాండెడ్‌లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు. కల్తీ వస్తువులతో చేసిన ఆహారాన్ని అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఆహార కల్తీ తీవ్రమైంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోని టాస్క్‌ఫోర్స్ బృందం, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇటీవల దాదాపు 500ల చోట్ల తనిఖీలు చేయగా, 90శాతం కేంద్రాల్లో కల్తీలు బయటపడటమే అందుకు నిదర్శనం. దాంతో భాగ్యనగరవాసులు బయట తినాలంటే వణికిపోతున్నారు. వరుసగా దాడులు చేస్తున్నప్పటికీ కొందరు యజమానులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోన్నారు. కుళ్లిన మాంసం, కూరగాయలను వంటలకు ఉపయోగిస్తూ ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. ఆహార కల్తీని, నకిలీల తయారీని అరికట్టాల్సిన ఆహార ప్రమాణాల పరిరక్షణ శాఖలో సిబ్బంది కొరత కూడా కల్తీ కేటుగాళ్లకు కలిసివస్తోంది. యాజమాన్యాలతో కుమ్మక్కయిన కొందరు అధికారులు ప్రయోగశాల నివేదికలను తొక్కిపెడుతున్నారనే విమర్శలొ స్తున్నాయి. హైదరాబాద్‌లోనే దాదాపు 70 వేలకు పైగా ఆహార విక్రయ కేంద్రాలుంటాయని అంచనా. ఇవి కాకుండా చిరుతిళ్లు అమ్మే తోపుడు బండ్లు, ఫుడ్‌ట్రక్‌లు మరో 20 వేల వరకు ఉంటాయని సమాచారం. అధికారికంగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఆహార భద్రతాధికారులు (ఎఫ్‌ఎస్‌వో)ఈ ఏడాదిలో ఇప్పటివరకు జారీ చేసిన లైసెన్సులు 16,274 మాత్రమే కావడం గమనార్హం. దాదాపు కోటిన్నర జనాభా, సుమారు 90 వేల ఆహార విక్రయ కేంద్రాలున్న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్నది కేవలం 21 మంది ఎఫ్‌ఎస్‌వోలు మాత్రమే. క్రమపద్ధతిలో హెూటళ్ల తనిఖీ చేపడితే అన్నింటినీ తనిఖీ చేయడానికి వీరికి ఏండ్లు పట్టవచ్చు. రాష్ట్ర ఆహార పరిరక్షణ విభాగంలో మొత్తం 62 సర్కిళ్ల పరిధిలో లక్షల సంఖ్యలో ఉన్న ఆహార కేంద్రాల తనిఖీకి ఉన్న అధికారుల సంఖ్య 76 మాత్రమే కావడం గమనార్హం. 'కల్తీకి కాదేదీ అనర్హం' అన్నట్టు ప్రస్తుతం మన నిత్యావసర వస్తువులన్నీ 'కల్తీ'మయమే. పండ్లు, పాలు, నూనెలు, కూరగాయలు ఇలా చెబుతూ పోతే సమస్త ఆహార ఉత్పత్తుల్లో కల్తీ కాని పదార్థాలు వేళ్లమీద లెక్కబెట్టే అన్ని కూడా లేవు. ఏది కొనాలో, ఏది తినాలో, ఏది మంచిదో, ఏది చెడ్డదో నిర్ధారించుకోలేని స్థితికి నెట్టివేయబడ్డాం. నిత్యం బిర్యానీలోనో.. కూరల్లోనో.. కప్పలు, బల్లులు, బొద్దింకలు వచ్చాయంటూ జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కల్తీ మాయాబజారులో డబ్బులిచ్చి మరీ రోగాలను కొని తెచ్చుకుంటున్నాము. అనారోగ్యాలతో దవాఖానాల పాలైతే అక్కడిచ్చే మందులను కూడా అనుమానించక తప్పని ప్రపంచంలో బతుకుతున్నాం. వీటిపై చర్యలు తీసుకుని ప్రజారోగ్యానికి భద్రత కల్పించాల్సిన ప్రభుత్వాలకు ఇది కనీస సమస్యగా కూడా కనపడకపోవడం వైచిత్రి. తూతూ మంత్రంగా ఏడాదికి ఒకసారి తనిఖీలు చేస్తే ఫలితం శూన్యం. పైపెచ్చు కల్తీ నిరోధక వ్యవస్థ బలహీనత, సిబ్బంది కొరతను గమనించి, ఇది 'మూడు పువ్వులు ముప్ఫయి ఆరు కాయలు'గా వర్థిల్లుతున్నది. కల్తీ ఆహార పదార్థాలపై పర్యవేక్షణ చేసేందుకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలను నింపాలని హైకోర్టు ఆదేశించి ఏండ్లు గడుస్తుంటే కొత్తగా పదిహేడు మంది ఫుడ్ సేఫ్టీ అధికారులను ఈ ప్రభుత్వం నియమించింది. ప్రతి ఐదువందల మంది జనాభాకు ఒక ఫుడ్ సేఫ్టీ అధికారిని నియమిస్తామని సర్కార్ ప్రకటించడం సంతోషమే. కానీ, అది ఆచరణ రూపం దాల్చకపోతే మాత్రం మార్పేమి ఉండదు. అసలు కల్తీ మాఫీయాను అడ్డుకోవడానికి ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులేమిటి? ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఈ మాఫియాపై చర్యలకెందుకు ఉపక్రమించడం లేదు. ప్రజల ప్రాణాలకంటే ముఖ్యమైన ప్రయోజనాలు పాలకులకేమైనా ఉన్నాయా? అన్న అనేక సందేహాలు కలుగుతున్నాయి. గతంలో వినియోగదారుల ఫోరమ్ వంటివి కల్తీ వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా చట్టాల కొరడా ఝుళిపించేవి. నేడా వ్యవస్థను ఎందుకు నిర్వీర్యమైంది? 'కల్తీ' సర్వాంతర్యామి అయి అన్ని వ్యవస్థలను కలుషితం చేస్తోంది. ఈ వ్యాపార సామ్రాజ్యాన్ని పెకిలించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ, రాజకీయాలు అంతకంటే కల్తీగా మారిపోయాయి. చెప్పేదొకటి చేసేదొకటిగా, బయటకొకటి, లోనొకటిగా మా రింది. సేవ అనేది మారి స్వాహా మొదలైంది. ఈ కల్తీల నుండి సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తే ఈ ప్రభుత్వాలను కదిలించాల్సింది చైతన్యవంతమైన ప్రజలే.

# సంక్షోభంలో ఉదారవాద రాజకీయాలు




ప్రపంచవ్యాప్తంగా ఉదార, మధ్యేవాద రాజకీయ పార్టీలు బలహీనపడి దెబ్బతిని పోతున్నాయి. వామపక్ష శక్తులు బలంగా ఉన్నచోట్ల ఆ వామపక్షాలకు మద్దతు పెరుగు తోంది. అవి బలంగా లేనిచోట్ల పచ్చి మితవాద, ఫాసిస్టు శక్తులకు బలం పెరుగుతోంది. అమెరికన్ ఎన్నికల్లో ట్రంప్ గెలుపు ప్రస్తుతం ప్రపంచ రాజకీయాల్లో కనిపిస్తున్న ఈ ధోరణికి అనుగుణంగానే ఉంది. ఫ్రాన్స్‌లో మాక్రాన్ పార్టీ బాగా బలహీనపడింది. అప్పటికప్పుడు హడావుడిగా కూడగట్టుకుని ఏర్పడిన వామపక్ష కూటమి బలంగా ముందుకు రావడంతో అక్కడ నయా ఫాసిస్టు శక్తులు ఆధిపత్యం సాధించకుండా అడ్డుకట్ట వేయడం సాధ్యపడింది. మన పొరుగున ఉన్న శ్రీలంకలో కూడా ఇదే మాదిరిగా వామపక్ష అభ్యర్థి గణనీయంగా ఓట్లు పెంచుకుని దేశాధ్యక్ష పదవిని చేపట్టాడు. అక్కడ ఓడిపోయిన అభ్యర్థి ఉదారవాద మధ్యేవాద పార్టీకి చెందినవాడు. ఇలా ఉదారవాద, మధ్యేవాద పార్టీలు అన్నిచోట్లా దెబ్బతినిపోవడం వర్తమాన కాలంలో ఉదారవాదం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని సూచిస్తోంది. రాజకీయ ఉదారవాదం ఆర్థిక నయా ఉదారవాదంతో గట్టిగా పెనవేసుకుని వుంది. ఆ నయా ఉదారవాద ఆర్థిక విధానాలే సంక్షోభంలో పడిపోవడంతో రాజకీయ ఉదారవాదం కూడా సంక్షోభంలో పడి దెబ్బ తినిపోతోంది. సాంప్రదాయంగా ఉదారవాద రాజకీయ పార్టీలు పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలను బలపరుస్తూ వచ్చాయి. గతంలో అమలైన ఉదారవాద ఆర్థిక విధానాలను కాని, తర్వాత అమలౌతున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలను కాని ఇవి అమలు చేస్తూ వచ్చాయి. ఈ రెండు రకాల ఆర్థిక విధానాలూ స్వేచ్ఛా మార్కెట్‌కు పెద్దపీట వేశాయి. మార్కెట్‌లో ప్రభుత్వ జోక్యాన్ని కుదించడం అనేదానికి అత్యంత అధిక ప్రాధాన్యతనిచ్చాయి.

మొదటి ప్రపంచ యుద్ధకాలంలోను, ఆ తర్వాత రెండో ప్రపంచ యుద్ధ కాలంలో తలెత్తిన మహా మాంద్యం కాలంలోను ఈ ఉదారవాద ఆర్థిక విధానాల వైఫల్యం స్పష్టంగా బయటపడింది. స్వేచ్ఛా మార్కెట్ విధానాలు అప్పు డప్పుడు తాత్కాలికంగా హుషారు పుట్టించవచ్చు. కాని అంతకుమించి అవి కార్మిక వర్గాన్ని దెబ్బతీసి, నిరుద్యోగాన్ని విపరీతంగా పెంచుతాయి. దాని ఫలితంగా పెట్టుబడి దారీ విధానం యావత్తూ ప్రమాదంలో పడి సోషలిజం బల పడటానికి దారితీస్తుంది. ఈ వైనాన్ని కీన్స్ చాలా పద్ధతి ప్రకారం వివరించాడు. అయితే అతడు స్వతహాగా ఉదారవాది. అందుచేత బలపడుతున్న సోషలిస్టు ప్రమాదాన్ని నివారించడం ఎలా అన్నదే ఆలోచించాడు. అందుకోసం ఒక కొత్త తరహా ఉదారవాదాన్ని అతడు ప్రతిపాదించాడు. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం నిత్యం జోక్యం చేసుకుంటూ స్థూల డిమాండ్‌ను పెంచే దిశగా చర్యలు తీసుకుంటూ వుండాలని, అప్పుడు ఉపాధి అవకాశాలు బాగా పెరుగు తాయని కీన్స్ సూచించాడు. ప్రభుత్వ జోక్యాన్ని అంతకంతకూ తగ్గించాలనే సాంప్రదాయ ఉదారవాదానికి కీన్స్ చెప్పింది భిన్నంగా ఉంది. కీన్స్ సిద్ధాంతాన్ని ద్రవ్య పెట్టుబడి ఏనాడూ అంగీకరించలేదు. ఇది కీన్స్‌కే అంతుబట్టలేదు. తన సిద్ధాంతాన్ని అర్థం చేసుకోలేకపోవడమే దీనికి కారణమని అతడు భావించాడు. కాని అసలు కారణం ఇంకా లోతైనది. ప్రభుత్వం గనుక జోక్యం చేసుకోవడాన్ని ఒక విధానంగా చేపడితే అప్పుడు పెట్టుబడిదారుల ఉనికి, వారు నిర్వహించే పాత్ర క్రమంగా సమాజ ఆమోదాన్ని కోల్పోతాయని పెట్టుబడిదారులు, ముఖ్యంగా ద్రవ్య పెట్టుబడి రంగంలో ఉన్న తరగతి ఆందోళన చెందారు (ఈ తరగతి పెట్టుబడిదారులను 'పని లేని పెట్టుబడిదారులు' అని కీన్స్ అభివర్ణించాడు.).వారి భయం నేటికీ కొనసాగుతోంది.

రెండో ప్రపంచ యుద్ధానంతర కాలంలో కీన్స్ విధానాలు ప్రభుత్వ విధానాలుగా అమల్లోకి వచ్చాయి. ద్రవ్య పెట్టుబడి ఆ యుద్ధం వలన గణనీయంగా దెబ్బతినడంతో కీన్షియన్ విధానాలను స్వీకరించిన సోషల్ డెమోక్రసీ బలంగా ముందుకొచ్చింది. ఆ తర్వాత కాలంలో సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో ఆర్థికాభివృద్ధి వేగం పుంజుకుంది. ద్రవ్య పెట్టుబడి మళ్లీ బలం పెంచుకుని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిగా పెరిగింది. అదే సమయంలో పెట్టుబడిదారీ వ్యవస్థ మార్కెట్‌లో ప్రభుత్వ జోక్యం ఉన్నప్పటికీ మరొక తరహా సంక్షోభంలోకి జారిపోయింది. 1960, 1970 దశకాల్లో కనిపించిన ద్రవ్యోల్బణ సమస్యకు కారణం స్థూల డిమాండ్ తగినంత లేకపోవడమే. కాని సంక్షోభపు మూలాలు అంతకన్నా తీవ్రమైనవి. ఉపాధి అవకాశాలు ఎక్కువ మందికి రావడంతో పెట్టుబడిదారీ శక్తులు అదనపు విలువను ఆశించినంత మేరకు పొందలేకపోతున్నాయి. రెండోపక్క అంతకు ముందు వలసలుగా ఉన్న కాలంలో మూడవ ప్రపంచదేశాల నుండి ముడిసరుకును చౌకగా కాజేసినట్టు, వలసలు స్వాతంత్ర్యం పొందిన తర్వాత కాలంలో చౌకగా పొందగలిగే ఏర్పాటు ఏదీ లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అడ్డం పెట్టుకుని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి శక్తులు కీన్స్ విధానాలను తప్పుబట్టడం ప్రారంభించాయి. మళ్లీ పాతకాలపు స్వేచ్ఛా మార్కెట్ విధానాలు అమలైతేనే పరిష్కారం దొరుకుతుందని ప్రచారం మొదలుబెట్టాయి. ఈ ప్రచారానికి బూర్జువా ఆర్థికవేత్తలు తమ గొంతులు కలిపారు. క్రమంగా అన్ని ప్రభుత్వాలూ నయా ఉదారవాద విధానాలనే తమ ప్రభుత్వ విధానాలుగా అమలు చేయడం మొదలైంది. తమ దేశాల్లోకి పెట్టుబడులను ఆకర్షించడం లేదా వచ్చిన పెట్టుబడులను వెనక్కి మళ్లకుండా నిలుపుకోవడం అనేది అన్ని ప్రభుత్వాలకూ ప్రధాన కర్తవ్యంగా మారిపోయింది.

## ధాన్యం తూకాల్లో తేడా ఉంటే కఠిన చర్యలు

-వనపర్తి జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి సత్యనారాయణ



వనపర్తి నవంబర్ 18 ప్రజా స్వేచ్ఛ

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు తూకంలో అవకతవకలకు పాల్పడిన, డిపార్ట్మెంట్ వారిచే ముద్ర వేసిన ధర్మకాంటాలను వాడకపోయినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వనపర్తి జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం మదనాపురం మండల పరిధిలోని నెలివిడి, గోపన్పేట్ PACS కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం తూకంలో ఒక కేజీ తేడా రావడంతో నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూకంలో తేడా ఉన్నట్లు గుర్తిస్తే రైతులు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులను మోసం చేయొద్దని సూచించారు.

## జప్పా టీ ప్రారంభించిన బ్రహ్మీ.. జేమ్స్‌బాండ్ రేంజ్‌లో ఎంట్రీ




కర్నూల్ 18, నవంబర్ ప్రజా స్వేచ్ఛ

టాలీవుడ్ సీనియర్ హాస్యనటుడు, పద్మశ్రీ బ్రహ్మానందం కర్నూలు సిటీలో సందడి చేశారు. పట్టణంలో వినూత్నంగా ఏర్పాటు చేసిన ఓ టీ దుకాణాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ. వెంకటేష్?తో కలిసి బ్రహ్మానందం ప్రారంభించారు. తమ అభిమాన నటుడిని చూసేందుకు అభిమానులు ఎద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం బ్రహ్మానందం అక్కడి నుంచి వెళ్లిపోయారు. జఫ్పా పేరుతో ఈ టీ దుకాణం ప్రారంభించడం విశేషం. అయితే, హాస్యబ్రహ్మ జేమ్స్ బాండ్ రేంజ్‌లో ఎంట్రీ ఇచ్చి అభిమానులు సర్‌ప్రైజ్ చేశారు. తమ అభిమాన నటుడ్ని చూడగానే వాళ్లు కేరింతలు, కేకలుతో రచ్చ రచ్చ చేశారు.

## జస్టిస్ సుజయ్ పాల్ నుండి ప్రశంస పత్రం అందుకొంటున్న నామాల అశోక్.




ప్రజా స్వేచ్ఛ

తేదీ : 9-11-2024 నాడు వరంగల్ లో జరిగిన న్యాయ సేవా దినమును పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సుజయ్ పాల్ నుండి ప్రశంస పత్రం అందుకొంటున్న వికారాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నామాల అశోక్.



## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

యాచారం నవంబర్ 18 ప్రజా స్వేచ్ఛ

యాచారం మండలం పరిధిలో కొత్తపల్లి 11 కేవీ , మొండిగౌరిల్లి 11 కేవీ, విద్యుత్ సరఫరా కు నేడు మంగళవారం అంతరాయం ఉంటుంది అని విద్యుత్ అధికారులు తెలిపారు. విద్యుత్ తిగలకు తగిలే చెట్ల కొమ్మలు తొలిగింపు విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో కొత్తపల్లి , కొత్తపల్లి తండా .. మొండిగౌరిల్లి , మొండిగౌరిల్లి వ్యవసాయ క్షేత్రంల్లో ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. విద్యుత్ అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# గ్రామీణ స్థాయిలో బీసీ ఉద్యమం ఏమైనా బలపడినదా ?

ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రంలో ఇటీవల రెండు మూడు సంఘాలు బలంగా ప్రయత్నం చేస్తున్నట్టుగా కనిపిస్తున్నది. ఆ సంఘాల నాయకులు అధ్యక్షులు తమకు తాము మేము చేసే ప్రయత్నం చాలా గొప్పది. ఇది ప్రజల్లోకి వెళుతున్నది అని భావిస్తుండొచ్చు. కానీ ప్రజల వరకు ఉద్యమ విస్తృతి చేరలేదు. జిల్లాల వారీగా రౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుతున్నాయి. వాటి వలన కొంతమంది నాయకత్వ లక్షణాలు ఉన్నవాళ్లు హాజరవుతున్నారు. తిరిగి వాళ్ళ ఇంటికి పోయిన తర్వాత వాళ్ళు ఏమి చేయడం లేదు. ఆ విధంగా రౌండ్ టేబుల్ సమావేశాలు సదస్సులు రవీంద్ర భారతిలో సభలు పెద్దపెద్ద హొటల్ లలో సభలు సమావేశాలు ప్రెస్ క్లబ్ లలో సభలు సమావేశాలు వీటన్నిటికీ హాజరయ్యేవారు లిమిటెడ్ పర్సన్స్ ! వీళ్ళ ద్వారా ఉద్యమం గ్రామీణ స్థాయిలో చేరడం లేదు. దీనిని వివిధ సంఘాలను డీల్ చేస్తున్న నాయకులు గమనించడం లేదు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించినాయి. ఈ ఎన్నికల్లో బీసీ సంఘాల తరఫున చేసిన పోరాటం కొంతవరకు సక్సెస్ అయినది. అది బీసీల కులగణన సర్వే చేయించడంలో మాత్రమే సక్సెస్ అయినాము. కానీ ప్రత్యక్షంగా ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు గెలవడానికి ఇది ఉపయోగపడదు ! రిజర్వేషన్లు కూడా 42 శాతం ఇస్తారు అనేది ఇప్పుడే నమ్మకమైన నిర్ణయం కాదు దీనికి ఎన్ని అడ్డంకులు వస్తాయి అవన్నీటిని ఎలా ఫేస్ చేస్తాము అనేది ఆలోచించాలి ఇవన్నీ చేసి మేము కులగణన చేసినాము సర్వే చేసినాము కాబట్టి ప్రభుత్వపరంగా పార్టీ పరంగా మా తప్పులేదు అది కోర్టుల ద్వారా అడ్డంకులు ఏర్పడినాయి మేము ఆ శాతం రిజర్వేషన్ అమలు చేయలేము అని అన్నప్పుడు మనము మన సంఘాల వాళ్ళము చేయగలుగుతాము ఇటు



ప్రభుత్వం తోటి పోరాటం చేస్తూ అటు ప్రజల్లో గ్రామీణ స్థాయిలో ప్రజలను చైతన్య పరచటానికి చేయవలసిన బాధ్యత మన సంఘాల మీద ఉన్నది అది జరిగినప్పుడు మాత్రమే ప్రజలే జనరల్ నియోజక వర్గాల్లో బీసీలను ఎన్నుకుంటే ! ఈ ఉద్యమాలు ఈ పోరాటాలు అవసరం లేదు ! ప్రజల్లో చైతన్యం వచ్చి తమ నియోజకవర్గంలో బీ సీ అభ్యర్థులను గెలిపించుకుందాం అనే పట్టుదల ఏర్పడినప్పుడు అది వార్డు మెంబర్ కావచ్చు సర్పంచ్ కాకపోతే ఎంపిటిసి కావచ్చు ఎమ్మెల్యే కాకపోతే ఎంపీ కావచ్చు అది ప్రజల్లో చైతన్యం రావాలి ఆ చైతన్యము కలిగించడానికి ఈ సంఘాలు ప్రయత్నం చేయాలి ఇప్పుడు మూడు నాలుగు సంఘాలు యాక్టివ్ గా పని చేస్తున్నాయి ఇంకా కొన్ని మరుగునపడినాయి ఉన్న సంఘాలు ఏవైతే యాక్టివ్ గా పని చేస్తున్నాయో అవి ప్రతి సంఘము రెండు లేదా మూడు జిల్లాలు దత్తత



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

తీసుకున్నట్టుగా బాధ్యత తీసుకొని ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం జరగాలి అది జరగనప్పుడు ప్రజల నుండి సరైన రెస్పాన్స్ రానప్పుడు బీసీ అభ్యర్థులు జనరల్ నియోజకవర్గాల్లో గెలవనప్పుడు మన ఈ రెండు మూడు ఏళ్ల కష్టం వృధా అవుతుంది. మనలో నిరుత్సాహం ఏర్పడుతుంది అలా జరగకుండా మన సంఘాలు గ్రామీణ స్థాయిలో ప్రచారం జరగటానికి ప్రణాళిక రూపొందించుకొని ప్రయత్నం చేయవలసిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను ! కోడూరి చంద్రయ్య జన్నారం

**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు**

## మహిళల హక్కుల పై ప్రతి ఒక్కరు పోరాడాలి...

-మహిళ సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి

వనపర్తి నవంబర్ 18ప్రజా స్వేచ్ఛ

మహిళల హక్కులపై ప్రతి ఒక్కరు పోరాడాలని మహిళలకు ఎలాంటి అన్యాయం జరిగిన మహిళ సాధికారత కేంద్రం అండగా ఉంటుందని మహిళ సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ శ్రీవాణి అన్నారు.సోమవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెబ్బేరు పట్టణ కేంద్రంలో మహిళ సాధికారత కేంద్రం,సభ్యులు మహిళా సంఘాల సభ్యులతో సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సఖి కేంద్రం సేవలు, మహిళ సాధికారత, మహిళ చట్టాలు గృహ హింస




చట్టం, పని చేసే చోట లైంగిక వేదింపులు చట్టం, బాల్య వివాహాలు, పలు పథకాల గురించి కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళ సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ శ్రీవాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాల్సిన బాధ్యత మహిళా సంఘాల సభ్యులకు మరియు అందరికీ బాధ్యత ఉందని అన్నారు. బాల్య వివాహాలతో ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తాయని చెప్పారు. చిన్నతనంలో గర్భం దాల్చడం వల్ల ఒక్కోసారి తల్లి ప్రాణాలకు ముప్పుగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం సభ్యులు సలోమి,రాధా,మహిళా సంఘం నాయకురాలు అక్కల జ్యోతి,బ్యాంకు మేనేజర్ శ్రావణ్,ఫీల్డ్ ఆఫీసర్ నోవా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు కు వినతి పత్రం

వనపర్తి నవంబర్ 18 ప్రజా స్వేచ్ఛ

వనపర్తి జిల్లా సగర సంగం నాయకులు కుల సర్వే ఫార్మేట్లో సగర కులాన్ని వృత్తి కులంగా చేర్చకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల సర్వే లో ఆర్థికంగా చతికిలబడిన, రాజకీయంగా రాణించలేక వెనుకబాటుకు గురైన సగర సంగం కులాన్ని చేర్చకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. కొన్ని కులాలకు మాత్రమే పెద్దపీట వేస్తూ అనేక రంగాలలో వెనకబడిన తమ సగర సంగం లాంటి కులాలను ఇంకా వెనక్కి నెట్టేలా ప్రభుత్వంలో కొనసాగుతున్న



ఉన్నతాధికారులు కుట్రలు చేయడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్రకుల సర్వే ఫార్మేట్ లో కొన్ని కులాలు మాత్రమే గుర్తించడం,అందులో తమ ఉప్పరి కులాన్ని మాత్రం చేర్చకపోవడం దురదృష్టకరమన్నారు. కులవృత్తి పైన ఆధారపడి 90 శాతం మంది ఉప్పరివాళ్లు జీవిస్తున్నారు ఈ ప్రభుత్వంలో కులవృత్తిగా గుర్తింపు పొంది ప్రభుత్వం ఫెడరేషన్ కొనసాగిస్తుంది. అయినా మా కులవృత్తిని సర్వే ఫార్మేట్లో చూపించకపోవడంతో మా కుల గుర్తింపు తక్కువ సంఖ్యలో చూపించే ప్రమాదంఉందన్నారు. సగరులను సమగ్ర సర్వేలో చేర్చాలని వెనకబడిన తరగతుల చైర్మన్ భూసని వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

-తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

ప్రజా స్వేచ్ఛ

నెక్కొండ వ్యవసాయ మార్కెట్ లో భాగ్య లక్ష్మి గ్రామక్య సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్ తాల్లూరి నర్సింహా స్వామి,మార్కెట్ సెక్రటరీ కృష్ణ మీనన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,రామాలయం డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల మధుకర్ రెడ్డి, రామరావు రాము,ఈదునూరి ప్రభాకర్,వనం యాకంతం, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్,తదితరులు పాల్గొన్నారు.

# హలో బిసి చలో హైదరాబాద్

**-ఈనెల 25న బీసీల సమరభేరి సభ**

**-బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 18ప్రజా స్వేచ్ఛ/** దేశవ్యాప్తంగా బీసీ కుల గణన ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న హైదరాబాదులో రవీంద్రభారతిలో బీసీల సమరశంఖ వారం పూరిస్తున్నట్టు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నాయి తప్ప బీసీలకు సముచిత గౌరవం హోదా కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆయన అన్నారు అలాగే తెలంగాణలో త్వరలో జరిగే పంచాయతీ రాజ్ ఎన్నికలలో బీసీలకు 50 శాతం అవకాశాలు కల్పించాలని అలాగే కేంద్ర విద్యా ఉద్యోగ రిజర్వేషన్లను 27% నుండి 56% కి పెంచాలని ఆయన అన్నారు అలాగే బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల చేయాలని అలాగే రాష్ట్రవ్యాప్తంగా బీసీ గురుకులాలు ప్రతి నియోజకవర్గంలో కొత్తగా ఐదు ఏర్పాటు చేయాలని అలాగే హాస్టల్ విద్యార్థుల మేస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుకూలంగా పెంచాలని అనే డిమాండ్లపై బీసీల సమరభేరి శంఖవరం ఉంటుందని ఆయన అన్నారు బీసీ నాయకులందరూ బీసీల సమరశంఖాహారానికి హాజరుకావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో.. ఎర్రబెల్లి గంగాధర్, చిలకల మురళి యాదవ్, మహేశ్వరం నరేష్, సిద్ధం రాజు, బోయిన ఉపేందర్, హరి తదితరులు పాల్గొన్నారు

# పశు వైద్య శిబిరం



**జఫర్గడ్ నవంబర్ 18ప్రజా స్వేచ్ఛ/** మండలంలోని తమ్మ డపల్లి (ఐ)గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ పశు వైద్య శిబిరంను ఉప్పుగల్ పశువైద్యాధికారి డాక్టర్ కాకుమాను శ్రీనాథ్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ విర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ శిబిరంలో 56పశువులు రాగా 16 ఎదుకు రాని 23 దూడలకు నట్టల నివారణ మందులు 3గెదేలకు కృత్రిమ గర్భధారణ 12గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు గాలికుంటు వ్యాది నివారణ టీకాలు వేయనైనది శిబిరంలో వి.ఏ.కొండేటి. కుమార్ , గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు కత్తుల లచ్చయ్య , గుజ్జరి రాజు ,యం. డి.అయాస్ గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# ఉద్యోగ విజయాలతో మెరుస్తున్న కర్నాటి కోటయ్య

**-27వ వార్డు కౌన్సిలర్ ఉదయభాస్కర్ సన్మానం**



**మిర్యాలగూడ నవంబర్ 18 ప్రజా స్వేచ్ఛ/** శాంతినగర్ 27వ వార్డుకు చెందిన కర్నాటి కోటయ్య గత ఆరు సంవత్సరాల క్రితం సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం పొంది హైదరాబాద్ మలక్పేటలో తన విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాలలో ట్రెజరీ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని సంపాదించి తన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని 27వ వార్డు కౌన్సిలర్ ఉదయభాస్కర్ కోటయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉదయభాస్కర్ మాట్లాడుతూ, కోటయ్యలాంటి యువత ఉద్యోగ విజయాల ద్వారా తమ వార్డుకు గౌరవాన్ని తెచ్చిపెడుతున్నారని, వారి కృషి ప్రతిభ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్థానికులు, శాంతినగర్ యువత పాల్గొని కోటయ్య విజయాన్ని ప్రశంసించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన వార్డు కౌన్సిలర్ ఉదయభాస్కర్ పాత్రపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బీసీ లకు క్రీమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలి

**-బీసీ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేసిన రాపోలు పరమేశ్**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 18ప్రజా స్వేచ్ఛ/** బీసీ లకు క్రీమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని లేదా దాని పరిమితిని 8 లక్షల నుండి 30 లక్షల కు పెంచాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ సూచించారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో పాల్గొని బీసీ ఉద్యోగుల సమస్యలను చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాపోలు పరమేశ్ మాట్లాడుతూ,సమగ్ర కుల గణన ద్వారా జనాభా దామాషా ప్రకారం బీసీ లకు విద్యా మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల మాదిరిగా బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ ఉపాధ్యాయులకు పైచదువుల కోసం వేతనం కలిగిన సెలవులు మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా, సావిత్రి భాయ్ పూలే జన్మదినం జనవరి 3 ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు నష్టం కలిగిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లను సమీక్షించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిధి నుండి బీసీ లను మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రణదేవ్, గౌరవ సలహాదారుడు శంకర్ ముదిరాజ్, సోమ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శానిటరీ నాప్కిన్స్ పంపిణీ



**జఫర్గఢ్ నవంబర్ 18ప్రజా స్వేచ్ఛ/** మండలం లోని తిమ్మంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ సమావేశానికి లయన్స్ క్లబ్ శివునిపల్లి అధ్యక్షుడు మహ్మద్ దస్తగిరి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వరంలో వేలాది క్లబ్బులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అదే కోవలో శివునిపల్లి క్లబ్ కూడా అనేక సేవా కార్యక్రమాలుచేస్తున్నదన్నారు.ప్రధానోపాధ్యాయులు శారోన్ మాట్లాడుతూ .. మా పాఠశాల లో లయన్స్ క్లబ్ శివునిపల్లి ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులుమాధవీలత,అయితకృష్ణమోహన్,హరిత,ఉదయశ్రీ, వాణి,సరోజ,లక్ష్మీప్రసన్న, మాల్యా,చిలువేరు వెంకటేశ్వర్లు, మధుకర్, విజయలక్ష్మి, అంకేశ్వరపు హరిప్రసాద్, సీఆర్పీబాబు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫా లిటిల్ ఫ్లవర్ స్కూల్పై చర్యలు తీసుకోవాలి

**-సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన ఏఐఎఫ్ డిఎస్ నల్గొండ జిల్లా కమిటీ**



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 18ప్రజా స్వేచ్ఛ/** నల్లగొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలో ఉన్న ఆల్ఫా లిటిల్ ఫ్లవర్ స్కూల్పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్డీఎస్) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎఫ్డీఎస్ జిల్లా అధ్యక్షుడు పోతుగంటి కాశి,ఏఐఎఫ్డివై జిల్లా అధ్యక్షుడు వస్కుల కిరణ్ మాట్లాడుతూ త్రిపురారం ఆల్ఫా స్కూల్లో ఒకటవ తరగతి విద్యార్థిని హోంవర్క్ చేయలేదని టీచర్ కర్రతో కొట్టడం జరిగిందని, దాంతో విద్యార్థిని తీవ్రంగా గాయపడిందని తెలిపారు.తల్లిదండ్రులు యాజమాన్యాన్ని ప్రశ్నించినప్పటికీ,వారిని వెటకారంగా సమాధానాలు ఇచ్చారని,ఇదే పరిస్థితి గతంలో కూడా పునరావృతమైందని చెప్పారు. స్కూల్ యాజమాన్యం పిల్లలపై దౌర్జన్య చర్యలు, గుంజులు తీయడం, స్కూల్ షూ లేకపోతే రూ. 50, యూనిఫాం లేకపోతే రూ. 100, హోంవర్క్ చేయనప్పుడు డబ్బులు వసూలు చేయడం లాంటివి జరుగుతున్నాయని విద్యార్థులు వెల్లడించారని పేర్కొన్నారు.స్థానిక ఎంఈఓ రవినాయక్ స్కూల్లో జరుగుతున్న అన్యాయాలను ధృవీకరించారని,అయితే ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిబంధనలు పాటించకుండానే స్కూల్ యాజమాన్యం విద్యార్థులను హాస్టల్లో ఉంచి డబ్బులు వసూలు చేస్తూ,సరైన వసతులు కల్పించలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇమ్మానియేల్, జిల్లా నాయకులు సుజంధర్, ప్రశాంత్, రమేష్,ప్రసాద్,రాజు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**-స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు..**



**జాఫర్ ఘడ్,నవంబర్ 18ప్రజా స్వేచ్ఛ/** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) జఫర్ ఘడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు క్వింటాల్ సన్నారకా ల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్న సందర్భంగా జాఫర్ ఘడ్ మండల కేంద్రాల్లో ఏర్పాటు సంబరాల్లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ కర్ణకార్ రావు, ఎఎంసి చైర్మన్ లావణ్య – శిరీష్ రెడ్డి,వైస్ చైర్మన్ ఐలయ్య, పాక్స్ వైస్ చైర్మన్ నర్సింగం,డైరెక్టర్లు,వివిధ శాఖల అధికారులు,రైతులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ కన్వీనర్ గా నాగేశ్వరరావు యాదవ్

**-సన్మానించి,అభినందనలు తెలిపిన బీసీ నేత లింగంగౌడ్**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 18(ప్రజా స్వేచ్ఛ/** బీసీ కులాల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ కన్వీనర్ గా నియమితులైన గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ను సన్మానించి,అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీ కులాలన్నీ ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని,అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల అప్పుడు బీసీలకు టికెట్ల కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్నాయని అందుకే మనం ఎన్నికలప్పుడు పార్టీలకతీతంగా ఐక్యమత్యంగా ఉండి మన ఓటు మన బీసీలకే వేసుకొని మన సత్తా చాటాలన్నారు. అప్పుడే ఈ అగ్రవర్ణ పార్టీలు మన బీసీలను చూసి భయపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,ఎర్రబెల్లి దుర్గయ్య,భూపతి నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# స్వల్పంగా పెరిగిన బంగారం..

## రూ.92 వేలకు కిలో వెండి..!



మల్టీ కమొడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ తులం బంగారం ధర రూ.621 వృద్ధి చెంది రూ.74,567 పలికింది. కిలో వెండి డిసెంబర్ డెలివరీ ధర రూ.879 పుంజుకుని రూ.89,300లకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 25.20 డాలర్లు వృద్ధి చెంది రూ.2,595.30 డాలర్లకు చేరుకున్నది. ఔన్స్ వెండి ధర 1.23 శాతం పెరిగి 30.81 డాలర్లకు చేరుకున్నది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత బిట్ కాయిన్, యూఎస్ డాలర్ విలువ పుంజుకోవడంతో బంగారానికి గిరాకీ తగ్గింది. అంతర్జాతీయ పరిస్థితులకు తోడు పెండ్లిండ్ల సీజన్ ప్రారంభం కావడంతో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారానికి గిరాకీ ఎక్కువైంది. ఫలితంగా బంగారం, వెండి ధరలు పుంజుకుంటున్నాయి. వరుసగా నాలుగు రోజుల పతనాన్ని బ్రేక్ చేస్తూ సోమవారం దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 10 గ్రాముల బంగారం (24 క్యారట్స్) రూ.400 వృద్ధి చెంది రూ.77,450లకు చేరుకున్నది. గురువారం రూ.77,050 పలికింది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,810 వృద్ధి చెంది రూ.92 వేల మార్కు దాటింది. గురువారం కిలో వెండి ధర రూ.90,190 వద్ద స్థిర పడింది. గురునానక్ జయంతి సందర్భంగా దేశీయ బులియన్ మార్కెట్లకు శుక్రవారం సెలవు.


## మస్క్ 'ఎక్స్'కు యూజర్లు టాటా.. బ్లూస్కైకి వలస..

### ట్రంప్‌కు మద్దతు ఇవ్వడమే కారణమా..!




టెస్లా సీఈఓ ఎలన్ మస్క్ సారధ్యంలోని ఎక్స్ (మాజీ ట్విట్టర్) నుంచి యూజర్లు భారీగా వైదొలుగుతున్నారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' నుంచి సుమారు 10 లక్షల మంది యూజర్లు నిష్క్రమించారు. ఎక్స్'ను వీడిన వారిలో ప్రముఖ జర్నలిస్టులు, సినీ నటులు, మ్యూజిషియన్లు, ఇతర ప్రముఖులు ఉన్నారు. 'ఎక్స్'ను వీడుతున్న వారంతా 'బ్లూస్కై' యాప్ డౌన్ లోడ్ చేసుకుంటున్నారు. అమెరికాలోని ఆపిల్ యాప్ స్టోర్, గూగుల్ ప్లే స్టోర్ నుంచి బ్లూ స్కై యాప్ డౌన్ లోడ్ చేసుకుంటున్నారు. సెప్టెంబర్ ప్రారంభంలో కేవలం పది లక్షల మంది యూజర్లు ఉన్న బ్లూస్కై ఇప్పుడు 19 లక్షల మందికి పెంచుకున్నది.అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత డొనాల్డ్ ట్రంప్.. తన క్యాబినెట్‌లో వివేక్ రామస్వామితోపాటు ఎలన్ మస్క్ కు కొత్తగా ఏర్పాటు చేసిన డిపార్ట్ మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ సారధ్యం అప్పగించారు. ఇది చాలా మంది అమెరికన్లకు రుచించడం లేదు. ఎలన్ మస్క్ సారధ్యంలోని ఎక్స్ కేవలం రైట్ వింగ్ వాణి వినిపించడానికే పనికొస్తుందని నమ్ముతున్నారు.దీనికి తోడు తాజాగా ఎక్స్ ప్రకటించిన టర్మ్స్ అండ్ కండీషన్స్ పాలసీ అప్ డేట్ కూడా మరో కారణం. ఈ నెల 15 నుంచి ఫోటోలు, పోస్టులు, వీడియోలు వాడుకుంటామని ఎక్స్ చేసిన ప్రకటనపై విభేదిస్తున్నారు. రాజకీయేతర కారణాల రీత్యా కూడా పలువురు యూజర్లు బ్లూ స్కైకి మళుతున్నారు. ఎక్స్ (మాజీ ట్విట్టర్) మాజీ సీఈఓ జాక్ డోర్సీ 2019లో ఇంటర్నల్ ప్రాజెక్టుగా బ్లూ స్కై ప్లాట్ ఫామ్ ప్రారంభించారు. తొలుత ఇన్విటేషన్ ఆధారంగా సేవలు మొదలయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో పూర్తిస్థాయిలో యూజర్లకు అందుబాటులోకి తెచ్చారు. 2021లో జే గ్రాబర్ సీఈఓగా బ్లూ స్కై ఒక ఇండిపెండెంట్ కంపెనీగా అవతరించింది.

## 365 రోజులూ జియో 5జీ అన్ లిమిటెడ్ ప్లాన్ ఇలా.. !




దేశంలోకెల్లా అతిపెద్ద టెలికం కంపెనీ జియో తన కస్టమర్ల కోసం అసాధారణమైన కేర్ తీసుకుంటున్నది. ఇందుకోసం సంవత్సరం పొడవునా అన్ లిమిటెడ్ 5జీ డేటా వినియోగానికి వీలుగా రూ.601తో 'అన్ లిమిటెడ్ 5జీ అప్ గ్రేడ్' ఓచర్ తెచ్చింది. 4జీ యూజర్లు కూడా ఈ ఓచర్ సాయంతో 5జీ సేవలు పొందొచ్చు. దీన్ని మై జియో యాప్ లోనే కొనుగోలు చేసి యాప్ లోనే యాక్టివేట్ చేసుకోవచ్చు. అవసరమైతే ఈ ఓచర్ స్నేహితులకు గిఫ్ట్ మాదిరిగా పంపుకోవచ్చునని జియో తెలిపింది.యూజర్లకు 5జీ సేవలు అందుబాటులోకి తెచ్చినప్పుడు 5జీ స్మార్ట్ ఫోన్, నెట్ వర్క్ గల వారికి వెల్ కం ఆఫర్ కింద ఫ్రీ 5జీ డేటా అందించింది. రూ.239 కంటే ఎక్కువ రీచార్జీ చేసుకున్న వారికి ఈ సౌకర్యం కల్పించింది. రోజువారీగా 2 జీబీ డేటా ప్లాన్ రీచార్జీ చేసుకున్న వారికి అపరిమిత 5జీ డేటా ఆఫర్ చేస్తోంది. అంటే ప్రతి నెలా రూ.349 ప్లాన్ రీ చార్జి చేసుకున్న వారికి మాత్రమే జియో ఉచితంగా 5జీ డేటా అందిస్తుందన్న మాట.

## స్పోర్ట్స్

# ఆస్ట్రేలియాకు వెళ్లేందుకు నిరాకరించిన రోహిత్..



ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా సారథిగా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా వ్యవహరించడం ఖాయమైంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లేందుకు నిరాకరించడంతో బుమ్రానే సారథిగా వ్యవహరిస్తాడనే విషయం స్పష్టమైంది. సెప్టెంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌కు అందుబాటులో ఉండనని రోహిత్ శర్మ బీసీసీఐకి సమాచారమిచ్చాడు. తన సతీమణి డెలవరీ సమయంలో పక్కనే ఉండేందుకు హిట్ మ్యాన్ ఈ నిర్ణయం తీసుకున్నాడు. అయితే నవంబర్ 15న రోహిత్ శర్మ సతమీణి రితికా సజ్దేకు రెండో సంతానంగా పండంటి మగబిడ్డ జన్మించాడు. దాంతో రోహిత్ శర్మ తొలి టెస్ట్‌కు అందుబాటులో వస్తాడని ప్రచారం జరిగింది. నవంబర్ 18నే ఆస్ట్రేలియా ఫ్లైట్ ఎక్కుతాడని వార్తలు వచ్చాయి. దాంతో తొలి టెస్ట్ కెప్టెన్ ఎవరా? అనేదానిపై గందరగోళం నెలకొంది. కానీ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లేందుకు రోహిత్ శర్మ నిరాకరించడంతో.. బుమ్రానే కెప్టెన్‌గా కొనసాగించే పరిస్థితి ఏర్పడింది. రోహిత్ శర్మ స్థానంలో కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. మరో స్టార్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్ గాయపడటంతో రాహుల్‌కు మార్గం సుగుమమైంది. మరోవైపు సునీల్ గవాస్కర్, హర్భజన్ సింగ్ వంటి మాజీ క్రికెటర్లు ఈ ఐదు టెస్ట్‌ల సిరీస్ మొత్తానికి బుమ్రానే సారథిగా కొనసాగించాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచిస్తున్నారు. అయితే రెండో టెస్ట్‌కు రోహిత్ శర్మ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అతను జట్టులోకి వస్తే మాత్రం కెప్టెన్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని గెలవడం భారత్‌కు కీలకం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్ బెర్త్ దక్కించుకోవాలంటే టీమిండియా ఈ సిరీస్‌ను 4-0తో కైవసం చేసుకోవాలి. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో టీమిండియా చిత్తయ్యింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా టీమిండియా మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్‌కు గురైంది. ఈ ఘోర పరాజయం నేపథ్యంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ భారత్‌కు ఇజ్జత్‌కే సవాల్‌గా మారింది.

# రెండుసార్లు బ్యాటింగ్ చేసిన కోహ్లీ!



పెర్త్ వేదికగా ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య నవంబర్ 22 నుంచి తొలి టెస్టు ప్రారంభం కానుంది. వారం కిందటే ఆస్ట్రేలియాకు చేరుకున్న భారత జట్టు ప్రాక్టీస్ చేస్తోంది. ఈ క్రమంలో వాకా స్టేడియంలో ఇంట్రాస్క్వాడ్ వార్మప్ మ్యాచ్ ఆడింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు, బౌలరర్లు బరిలోకి దిగారు. మూడోరోజు వార్మప్‌కు సంబంధించి వీడియోను బీసీసీఐ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. ఈ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. గాయం నుంచి కోలుకున్న యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ వార్మప్ మ్యాచ్ ఆడాడు. విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్ తదితరులు బరిలోకి దిగారు. అందరిలో రుతురాజ్ మంచి ఆటతీరు ప్రదర్శించాడు. మొదటిసారి కోహ్లీ 15 పరుగులకే ఔట్ కాగా.. రెండోసారి బ్యాటింగ్‌కు వచ్చి 30 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 18 ఓవర్లు బౌలింగ్ చేశాడని కోచింగ్ సిబ్బంది తెలిపింది. సిరాజ్, జడేజా, అశ్విన్ కూడా బౌలింగ్ చేశారు. ఇక వీడియో చివరలో బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ మాట్లాడుతుండగా.. బ్యాటింగ్ ప్రాక్టీస్ కోసం వచ్చిన సిరాజ్ వెనకుండి అతడిని ఆటపట్టించాడు. అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ మాట్లాడుతూ 'జట్టులోని ప్రతిఒక్కరికీ అవకాశం ఇచ్చాం. ఒకసారి ఔటైనా.. మళ్లీ మైదానంలోకి దిగేలా రూల్స్‌ను మార్చుకున్నాం. పిచ్ పరిస్థితులను అర్థం చేసుకొనేందుకు ఇలా చేశాం. బౌన్సీ పిచ్‌కు అలవాటు పడేందుకు రెండోసారి అవకాశం ఇచ్చాం. ఆస్ట్రేలియాకు రాకముందే నెట్ ప్రాక్టీస్, వార్మప్ మ్యాచ్‌ల గురించి కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ చర్చించారు. మూడు రోజుల వార్మప్ కచ్చితంగా ఉండాలనుకున్నాం. సీనియర్లతో పాటు యువకులకు పిచ్‌ను అంచనా వేయడానికి అవకాశం దక్కింది' అని చెప్పాడు.

## పాకిస్థాన్ ఘోర పరాజయం

**-3-0తో మూడు టీ20ల సిరీస్ క్లీన్ స్వీప్**

**-మార్కస్ స్టోయినీస్ ఊచకోత..**




ఆస్ట్రేలియా పర్యటనను పాకిస్థాన్ ఘోర పరాజయంతో ముగించింది. మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో గెలుచుకున్న పాకిస్థాన్.. మూడు టీ20ల సిరీస్‌లో మాత్రం 3-0తో క్లీన్ స్వీప్ అయ్యింది. సోమవారం ముగిసిన మూడో టీ20లో ఆస్ట్రేలియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో పాటు మార్కస్ స్టోయినీస్(27 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 61 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆసీస్ గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 18.1 ఓవర్లలో 117 పరుగులకు కుప్పకూలింది. బాబర్ ఆజామ్(28 బంతుల్లో 4 ఫోర్లతో 41) ఒక్కడే రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆరోన్ హార్డీ(3/21) మూడు వికెట్లు తీయగా.. ఆడమ్ జంపా(2/11), స్పెన్సర్ జాన్సన్(2/24) రెండేసి వికెట్లు తీసారు. గ్జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్ తలో వికెట్ తీసారు. అనంతరం ఆస్ట్రేలియా 11.2 ఓవర్లలో 3 వికెట్లకు 118 పరుగులు చేసి 52 బంతులు మిగిలి ఉండగానే సునాయస విజయాన్నందుకుంది. మార్కస్ స్టోయినీస్‌తో పాటు జోష్ ఇంగ్లీస్(24 బంతుల్లో 4 ఫోర్లతో 27) రాణించారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహీన్ షా అఫ్రిది, జహందాద్ ఖాన్, అబ్బాస్ అఫ్రిది తల



# మహాదేవ్ శాస్త్రీగా మోహన్‌బాబు

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే సినిమాలోని పలు పాత్రలను పరిచయం చేసిన డైరెక్టర్ తాజాగా మోహన్ బాబు లుక్ షేర్ చేశాడు. ఇందులో మహదేవ్ శాస్త్రిగా కనిపించనున్నట్టు తెలియజేస్తూ ప్రీ లుక్ విడుదల చేశారు. ఫుల్ లుక్‌ను నవంబర్ 22న లాంచ్ చేయనున్నట్టు తెలియజేశారు. ఇందులో మోహన్ బాబు పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతున్నట్టు ప్రీ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఇక కన్నప్ప నుంచి తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ, పిలక-గిలక పాత్రలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేయగా.. స్టిల్స్ ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించబోతున్నాడు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



# డూప్ లేకుండానే యాక్షన్ సీన్స్ చేస్తానంటోన్న తాప్సీ..

తాప్సీ పన్నూ. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరంలేని పేరు. ఝుమ్మంది నాదం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తొలి చిత్రంతోనే సూపర్ హిట్ అందుకుంది ఈ అందాల ముద్దుగుమ్మ.ఆ తర్వాత టాలీవుడ్ లో వరుస ఆఫర్స్ అందుకుంటూ అతి తక్కువ సమయంలోనే స్టార్ డమ్ అందుకుంది. కానీ కొన్నాళ్లుగా బాలీవుడ్ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యింది. ఇప్పుడు అక్కడే సినిమాలు చేస్తుంది.ప్రస్తుతం తాప్సీ కాంధారి చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇందులో ఆమె ఎలాంటి డూప్ లేకుండా సొంతంగా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నట్లు సమాచారం. కిడ్నాపైన తన కూతురిని కాపాడుకునేందుకు ఓ తల్లి చేసే పోరాటం ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. దీనిని దేవాశిశ్ మఖిజా తెరకెక్కిస్తుండగా.. కథా పిక్చర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో తాప్సీ మొదటిసారి తల్లి పాత్రలో కనిపించనుంది. త్వరలోనే ఈ మూవీ విడుదల తేదీని ప్రకటించనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా తాప్సీ ఫోటోస్ వైరలవుతున్నాయి

# ఆ సీక్వేల్‌కు నేను సూట్ కాదనిపించింది

## నయనతార


నయనతార నటించిన 'ముక్తిఅమ్మన్' ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే! దర్శకుడిగా ఆర్జే బాలాజీకు మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'ముక్తి అమ్మన్ 2' సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే. సి.సుందర్ దర్శకుడు. అయితే ఈ సీక్వెల్‌కు ఆర్జే బాలాజీ దూరంగా ఉన్నారు. దీనిపై బాలాజీ స్పందించారు. సీక్వెల్‌పై తనకు ఏమాత్రం ఆసక్తి లేదని అన్నారు. "ముక్తి అమ్మన్' కథ నేనే రాశాను. నయనతారను కథానాయికగా తెరకెక్కించగా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు సీక్వెల్ తెరకెక్కించడంపై నాకు పెద్దగా ఆసక్తి లేదు. కాకపోతే నయన్ దగ్గర ఒక ఐడియా ఉంది. దానికి నేను సెట్ కాననిపించింది. ఈ క్రమంలోనే ఆమె వేరే దర్శకుడితో వర్క్ చేస్తున్నారు. అంతేకానీ క్రియేటివ్ విషయంలో మా మధ్య ఎలాంటి విభేధాలు లేవు. నన్ను ఈ పరిశ్రమకు పరిచయం చేసింది సుందర్. ఇప్పుడు ఆయన నా సినిమా సీక్వెల్ కోసం వర్క్ చేస్తున్నారు. అందుకు ఆనందంగా ఉంది. ఏం జరిగినా అది అంతా నా మంచికే అనుకుంటున్నా. సూర్య చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం వచ్చింది. ఇది నా అదృష్టం" అని అన్నారు. నయన్-ధనుష్ వివాదంపై స్పందించమని ఓ రిపోర్టర్ కోరగా "ఆ వివాదాన్ని నెటిజన్లు వినోదంగా చూస్తున్నారు. నయనతార చేసిన వ్యాఖ్యలపై ధనుష్ ఏమీ స్పందించలేదు. అలాంటప్పుడు నేను ఎలా కామెంట్ చేస్తాను. అది పూర్తిగా వాళ్ల వ్యక్తిగత విషయం. కాబట్టి వాళ్లనే పరిష్కరించుకోనిద్దాం" అని బదులిచ్చారు. ఆర్జే బాలాజీ కోలీవుడ్‌లో తెరకెక్కిన ఎన్నో చిత్రాల్లో హాస్య నటుడిగా కనిపించారు. 'స్పైడర్'తో తెలుగువారికి చేరువయ్యారు. 'ముక్తి అమ్మన్'తో మెగా ఫోన్ పట్టారు. తొలి ప్రయత్నంలోనే దర్శకుడిగా హిట్ అందుకున్నారు.ఈ చిత్రం తెలుగులో 'అమ్మోరు తల్లి'గా విడుదలైంది. ఆ తర్వాత 'వీట్ల విశేషం' అంటూ సత్యరాజ్‌తో ఓ మూవీ తీసి విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం ఆయన సూర్య 45 కోసం వర్క్ చేస్తున్నారు. త్వరలో చిత్రీకరణ మొదలవుతుంది.






# తేజ సజ్జా మిరాయిలో బాహుబలి యాక్టర్..

హనుమాన్ ఫేం తేజసజ్జా హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి . కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో ఢిల్లీ సుందరి రితికా నాయక్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. కాగా ఈ ప్రాజెక్టులో మరో టాలెంటెడ్ యాక్టర్ భాగం కాబోతున్నాడట.తాజా టాక్ ప్రకారం మిరాయిలో బాహుబలి యాక్టర్ రానా దగ్గుబాటి కీలక పాత్రలో నటిస్తున్నాడన్న వార్త బయటకు వచ్చింది. త్వరలోనే రానాకు సంబంధించిన సన్నివేశాలను షూట్ చేయబోతున్నారని ఇన్ సైడ్ టాక్. రానా ఎంట్రీపై మేకర్స్ అధికారిక ప్రకటన కూడా చేయనున్నారని తెలుస్తోంది. ఇదే నిజమైతే మరి కార్తీక్ దండు భళ్లాల దేవుడిని ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్‌లో మెరువనుందని తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ చేసిన మంచు మనోజ్ మిరాయి లుక్ సినిమాపై హైప్ పెంచుతోంది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. గౌరా హరి సంగీతం అందిస్తున్న ఈ మూవీ 2025 ఏప్రిల్ 18న 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.



# ఎట్టకేలకు ఎమర్జెన్సీ విడుదల ఖరారు

బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. 1975-77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ మేరకు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 17న 'ఎమర్జెన్సీ' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని కంగనా రనౌత్ స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. 'భారత దేశంలో శక్తిమంతమైన మహిళ చరిత్ర, దేశ విధిని మార్చిన క్షణాలు వచ్చే ఏడాది జనవరి 17న మీ ముందుకు రాబోతున్నాయి' అంటూ పేర్కొన్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492